# ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్ర

1. అమరావతి స్థూపం ఎవరి పాలనలో నిర్మించారు?

**జ: శాతవాహనులు**

2. శాతవాహనుల కాలంలో 'నిగమ సభలు' ఏ పరిపాలనను నిర్వహించేవి?

**జ: నగరాలు**

3. వేంగీని ఏలిన తూర్పుచాళుక్యుల అధికార భాష?

**జ: తెలుగు**

4. ఇక్ష్వాకుల రాజధాని?

**జ: విజయపురి**

5. శాతవాహనుల కాలం నాటి సామాజిక, ఆర్థిక, మత పరిస్థితుల నేపథ్యంలో సరి కానిది?

**జ: స్త్రీలను తక్కువగా చూసేవారు**

6. రాజమండ్రిని నిర్మించిన రాజు?

**జ: అమ్మరాజు**

7. గాథాసప్తశతిని రచించింది?

**జ: హాలుడు**

8. నవబ్రహ్మ ఆలయం ఎక్కడుంది?

**జ: ఆలంపురం(మహబూబ్‌నగర్ జిల్లా)**

9. రాజరాజనరేంద్రుని నుంచి 'నవఖండవాడ' అగ్రహారాన్ని పొందినవారు?

**జ: నారాయణభట్టు**

10. ఆంధ్రప్రాంతాన్ని పాలించిన కింది రాజ వంశాలను వారి పాలన ఆధారంగా కాలానుక్రమణికలో అమర్చండి?

జ: ఎ) ఇక్ష్వాకులు

బి) బృహత్పలాయనులు

సి) శాలంకాయనులు

డి) విష్ణుకుండినులు

11. శాతవాహనరాజులు తమ వ్యక్తిగత నామాలకు మాతృగోత్ర నామాలను ముందు చేర్చి చెప్పుకునే పద్ధతి ఎవరి కాలంలో ప్రారంభమైంది?

**జ: గౌతమీపుత్రశాతకర్ణి**

12. గౌతమీపుత్రశాతకర్ణి సైనిక విజయాలను తెలిపే శాసనం ఎక్కడుంది?

జ: **నాసిక్**

13. స్యాద్వాద తాత్విక సాంప్రదాయాన్ని ప్రబోధించిన వారు?

జ: **కాలకసూరి**

14. శాతవాహన పరిపాలన స్థాపకునిగా పేరుగాంచిన వారు?

జ: **సీముఖుడు**

15. గౌతమీ బాలశ్రీ తన నాసిక్ శాసనాన్ని ఎవరి పాలనా కాలంలో వేయించింది?

జ: **వాషిష్టీపుత్ర పులోమావి**

16. ''కవి వత్సలుడు'' బిరుదున్న రాజు?

జ: **హాలశాతవాహనుడు**

17. రుషభదత్తుని నాసిక్ శాసనాన్ని అనుస రించి, శాతవాహనుల కాలంలో వడ్డీ రేటు ఎంత?

జ: 12 శాతం

18. 'సమయసారం' గ్రంథాన్ని రచించిన జైనతాత్వికుడు?

జ: **కుందకుందాచార్యుడు**

19. ఏ రాజు బెజవాడలా  కందుకూరును అభివృద్ధి చేసినట్లు పేర్కొంటారు?

జ: **మూడో విజయాధిత్యుడు**

20. అస్మకరాజైన శాతకర్ణి చేతిలో కళింగ ప్రభువు ఖారవేలుడు పరాజితుడైనట్లు తెలి పే జాతక సాహిత్యం?

జ: **శెరివణిజ**

21. శిష్యుల మస్తిష్కంలో ధార్మిక చింతనను ప్రేరేపించడం గురువుల ధర్మమని అశోకుడు తెలిపిన శాసనం ఉన్న ప్రదేశం ఏది?

జ: **ఎర్రగుడి**

22. ఎవరి పరిపాలనా కాలంలో ఇక్ష్వాకు రాజ్యంలో బౌద్ధమతం గొప్ప పోషణను పొందింది?

జ: **వీరపురుషదత్తుడు**

23. బౌద్ధ వాఙ్మయంలో 'సిద్ధార్థక చైత్యంగా' పేర్కొనే చైత్యం ఒకప్పుడు ఎక్కడుందని గుర్తించారు?

జ: **జగ్గయ్యపేట**

24. నరేంద్ర మృగేశ్వరాలయాలు అనే పేరుతో 108 శివాలయాలను నిర్మించిన చాళుక్య రాజు?

జ: **విక్రమాధిత్యుడు – II**

25. నెల్లూరు జిల్లాలోని 'భైరవ కొండ ' దేనికి కేంద్రంగా ఉండేది?

జ: **శైవమతం**

26. 'సముద్రగుప్తుని' అలహాబాద్ స్తంభ శాసనాన్ని రాసిన వారు?

జ: **హరిసేణుడు**

27. 'కనౌజ్'ని హస్తగతం చేసుకోవడానికి రాష్ట్రకూటులు ఎవరితో యుద్ధం చేశారు?

జ: **ప్రతీహారులు, పాలవంశ రాజులు**

28. 'మాలిక్‌కపూర్' ఎవరికి నమ్మకస్థుడైన సేనాని?

జ: **అల్లా ఉద్దీన్ ఖిల్జీ**

29. 'బెస్‌నగర్' వద్ద గరుడ స్తంభాన్ని స్థాపించిన వారు?

జ: **హెలియోడోరస్**

30. పశ్చిమ భారతదేశంలో రాతిలో తొలిచిన చైత్యాలన్నింటిలో అత్యంత సుందర మైంది?

జ: **కార్లా**

31. 'గాయత్రీ మంత్రం' దేనిలో ఉంది?

జ: **రుగ్వేదంలో**

గ్రూప్-2, 2003లో అడిగిన ప్రశ్నలు

32. 'అపరిగ్రహ' అంటే?

జ: **సముపార్జన చేయకపోవడం**

33. ఇరవై మూడో తీర్థంకరుడు?

జ: **పార్శ్వనాథుడు**

34. 'పీఠకము'లలో లేనిది?

జ: **మహావంశ**

35. నాల్గో బౌద్ధ సంగీతిని నిర్వహించిన వారు?

జ: **కనిష్కుడు**

36. 'బౌద్ధ వాస్తుకళ'లో భాగం కానిది?

జ: **అంతరాళం**

37. ఖారవేలుడు ఏ మతస్థుడు?

జ: **జైనం**

38. 'కంఠకశోధన' దేనికి సంబంధించింది?

జ: **న్యాయవ్యవస్థ**

39. ఆగ్నేయ ఆసియాపై నౌకాదండయాత్ర నిర్వహించిన వారు?

జ: **మొదటి రాజేంద్రుడు**

40. 'ఇక్తా' అంటే? జ: **పరిపాలనా విభాగం**

41. శాతవాహన కాలానికి చెందిన 'అమాత్యుడు'?

జ: **జిల్లా అధికారి**

42. పార్థియన్లలో గొప్పవాడు?

జ: **గొండోఫెర్నెస్**

43. కింది వాటిలో సరికాని జత? 1) హాలుడు – గాథాసప్తశతి
2) నాగార్జునుడు – బుద్ధచరితం
3) వాత్స్యాయనుడు – కామసూత్రం
4) గుణాఢ్యుడు – బృహత్కథా

జ: 2

44. హర్షుడు రెండో పులకేశి చేతిలో ఓడినట్లు పేర్కొన్న వారు?

జ: **హుయాన్‌త్సాంగ్**

45. 'అద్వైత తత్త్వ' స్థాపకుడు?

జ: **శంకరాచార్యుడు**

46. మధ్యయుగపు దక్షిణ భారతదేశంలో ఏది ఎగుమతి అయ్యేది కాదు?

జ: **గుర్రాలు**

47. బౌద్ధమతంలో మొదటి సన్యాసిని?

జ: **సుజాత**

48. శాతవాహనుల పాలనా విభాగంలో 'చిన్న' గ్రామాధికారిని ఏమని పిలిచేవారు?

జ: **గుల్మిక**

49. హాలుని వివాహ వృత్తాంతం తెలిపే 'లీలావతి' గ్రంథ రచయిత?

జ: **కుతూహలుడు**

## గ్రూప్-2, 2000లో అడిగిన ప్రశ్నలు

50. బౌద్ధమతాన్ని పోషించిన దక్కన్ రాజవంశం?

జ: **ఇక్ష్వాకులు**

51. 'జైమినీ భారతం' గ్రంథకర్త?

జ: **పిల్లలమర్రి పినవీరభద్రుడు**

## గ్రూప్-1, 1999లో అడిగిన ప్రశ్నలు

52. బ్రాహ్మణ పండితులకిచ్చిన పన్నులేని గ్రామాలను ప్రాచీన భారతదేశంలో ఏమని పిలిచే వారు?

జ: **అగ్రహారాలు**

53. 7వ శతాబ్దంలో ఏ విదేశీయాత్రికుడు భారతదేశం సందర్శించాడు?

జ: **ఇత్సింగ్**

## గ్రూప్-1, 1995లో అడిగిన ప్రశ్నలు

54. మాచల్దేవి ఏ తెలుగు సాహిత్య గ్రంథాల్లోని పాత్ర?

జ: **క్రీడాభిరామం**

55. 'జక్కుల పురంధ్రి' ఏ జానపదకళకు సంబంధించింది?

జ: **యక్షగానం**

56. 'నచికేతోపాఖ్యానం' ఏ ఉపనిషత్‌లోనిది?

జ: **కఠోపనిషత్**

57. చతుర్వ్యూహ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారు?

జ: **పంచారాత్రికులు**

58. తొలి తెలుగు శాసనం ఎవరి కాలంలో వేశారు? **జ: రేనాటి చోళులు**

59. పురాణాలు 'రాజుని' ఏ దేవునితో సరిపోల్చాయి?

**జ: విష్ణువు**

60. అరబ్బుల సింధు దండయాత్రను ఫలితం లేని విజయంగా వర్ణించిన చరిత్ర కారుడు?

జ: **స్టాన్లీలేన్‌పూల్**

61. డచ్ తూర్పుఇండియాకు సంబంధించిన రేవు?

జ: **పులికాట్**

62. ప్రఖ్యాత 'త్రిమూర్తి శిల్పం' ఎక్కడుంది?

జ: **ఎలిఫెంటా**

63. 'పంచదసి' రాసినవారు?

జ: **విద్యారణ్య**

64. 'కువలయమాల' రచయిత?

జ: **ఉద్యోధనుడు**

## గ్రూప్ –1, 1994లో అడిగిన ప్రశ్నలు

65. 'ప్రతీత్యసముత్పాదన' సిద్ధాంతం ప్రతిపాదించింది?

జ: **గౌతమబుద్ధుడు**

66. 'సల్లేఖనం' ఏ మతానికి సంబంధించింది?

జ: **జైనమతం**

67. ఇటీవల కనుగొన్న బావికొండ బౌద్ధ కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఉంది?

జ: **విశాఖపట్నం**

68. పాల్కురికి సోమనాథుని రచన?

జ: **పండితారాధ్యచరిత్ర**

## గ్రూప్–1, 1991లో అడిగిన ప్రశ్నలు

69. మొదటి జైనతీర్థంకరుని పేరు?

జ: **రుషభనాథుడు**



SAKSHI

70. 'ఖారవేలుడు' వేయించిన శాసనాలు?

జ: **హతిగుంఫా శాసనాలు**

71. బాదామీ దేనికి ప్రసిద్ధి?

జ: **రాతిని తొలచి చెక్కిన గుహాలయాలు**

72. బౌద్ధుల పవిత్ర గ్రంథాలు?

జ: **త్రిపీఠకాలు**

73. మహాభారతాన్ని తెలుగులోకి అనువదించిన తొలి కవి?

జ: **నన్నయ్యభట్టు**

74. 'నహపాణుడిని' ఓడించిన శాతవాహన రాజు?

జ: **గౌతమీపుత్ర శాతకర్ణి**

75. కైలాస దేవాలయాన్ని నిర్మించిన రాజు ఎవరు?

జ: **మొదటి కృష్ణుడు**

76. 'భావార్థ దీపిక' రచించినవారు?

జ: **రామానుజాచార్య**

77. 'సింహాసన ద్వాత్రింశిక' రచయిత?

జ: **కొరవిగోపరాజు**

78. భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పురాతన శస్త్ర వైద్యుడు?

జ: **సుశ్రుతుడు**

79. 'త్రి సముద్రాధిపతిగా' పేరు పొందిన పాలకుడు?

జ: **గౌతమీపుత్ర శాతకర్ణి**

80. 'ఆంధ్రదేశంలో' నవబ్రహ్మ ఆలయాలు ఏ జిల్లాలో ఉన్నాయి?

జ: **మహబూబ్‌నగర్ (ఆలంపురం)**

## గ్రూప్– 1, 2003లో అడిగిన ప్రశ్నలు

81. క్రీ.శ. 885 నాటి 'బెజవాడ' శాసనం ఎవరి కాలానికి సంబంధించింది?

జ: **యుద్ధమల్లుడు**

82. మగధ సామ్రాజ్య ప్రాచీన రాజధాని?

జ: **రాజగృహ**

## గెజిటెడ్ – 2005లో అడిగిన ప్రశ్నలు

83. దానమిచ్చిన భూమిపై కొన్ని పరిపాలనాపరమైన హక్కులను వదులుకొన్న మొదటి రాజు?

జ: **గౌతమీపుత్ర శాతకర్ణి**

84. 'సభ' అనే వ్యవస్థను వివరంగా వర్ణించిన 'ఉత్తరమేరూర శాసనం' ఎవరి పాలనా కాలానికి

సంబంధించింది?

జ: **పరాంతకచోళుడు**

85. రాష్ట్రకూటుల రాజధాని?

జ: **మాన్యఖేతం**

86. సంపూర్ణ భౌతికవాద సిద్ధాంతాన్ని ప్రబోధించింది?

జ: **చార్వాకులు**

87. జ్ఞానోదయం పొందిన తర్వాత, బుద్ధుడి మొదటి ఉపదేశ ప్రదేశం?

జ: **సార్నాధ్**

88. అజీవక తెగ స్థాపకుడు?

జ: **మఖ్కలి గోసాలుడు**

89. జైన మతం ఖండించనిది?

జ: **వర్ణవ్యవస్థ**

90. పాండ్యుల సామ్రాజ్యం దేనిలో ప్రసిద్ధి?

జ: **పట్టు వస్త్రాలు** (గెజిటెడ్ – 2006)

## వివిధ పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

91. రామాయణ, మహాభారతాలను ఏమం టారు? (డిగ్రీ లెక్చరర్స్ – 2007)

జ: **ఎపిక్స్ (పురాణాలు)**

92. కింది వాటిలో సరికాని జత?

**(గ్రూప్–1 ప్రిలిమ్స్–2004)**

ఎ) నన్నెచోడుడు – కుమారసంభవం

బి) సోమనాథుడు – పండితారాధ్య చరిత్ర

సి) వేములవాడ భీమకవి – బసవ పురాణం

డి) మల్లిఖార్జున పండితారాధ్య– శివతత్త్వ సారం

జ: **సి**

93. జైన మహావీరుడు ప్రతిపాదించిన సూత్రం? **(సివిల్–ప్రిలిమ్స్–1997)**

జ: **బ్రహ్మచర్యం**

94. 'ఆంధ్ర–ద్రావిడ సమ్మేళనం' ఎవరి కాలంలో నిర్వహించారు?

జ: **కులోత్తుంగ చోళుడు**

95. సమస్త గాంధర్వ విద్యల్లో ప్రవీణురాలైన 'చెల్లవ చెల్లాంబిక'ను పోషించిన చాళుక్యరాజు?

జ: **మొదటి చాళుక్యభీముడు**

96. చోళసింహాసనం అధిష్టించిన 'రాజేం ద్రుడు' లేదా కులోత్తుంగ చోళుడు ఎవరి కుమారుడు?

జ: **రాజరాజనరేంద్రుడు**

97. ఆంధ్రదేశంలో పశ్చిమ చాళుక్యులు నిర్మించిన దేవాలయాలు ఎక్కడ ఉన్నాయి?

జ: **ఆలంపురం**

98. విశాఖజిల్లా 'యలమంచిలి' తాలూకాలో 'సర్వసిద్ధి నగరాన్ని నిర్మించిన చాళుక్యరాజు'?

జ: **జయసింహ వల్లభుడు**

99. 'శ్రీముఖలింగం' ఏ నది ఒడ్డున ఉంది?

జ: **వంశధార**

100.ఉభయభాషా కావ్యరచనా శేఖరునిగా కీర్తి పొందినవారు?

జ: **నన్నయ్యభట్టు**

101.'ద్విపద సాహిత్య పితామహుడిగా' ఎవ రిని పేర్కొంటారు?

జ: **పాల్కురికి సోమనాథుడు**

102.'విక్రమాంక దేవచరితం' రచించిన బిల్హణుడు ఏ రాజవంశ ఆస్థానంలో ఉండేవాడు?

జ: **బాదామీ చాళుక్యులు**

103. గాంధర్వ విద్యాప్రవీణురాలైన 'చెల్లవ' లేదా 'చల్లాంబిక' అనే భోగినీ స్త్రీకి 'అత్తిలి' గ్రామాన్ని దానం చేసిన చాళుక్యరాజు ఎవరు?

జ: **మొదటి చాళుక్య భీముడు**

104.'మాలతీ మాధవం' రచయిత?

జ: **భవభూతి**

105.తూర్పు చాళుక్యుల్లో 108 యుద్ధాలు చేసిన రాజు?

జ: **రెండో విజయాధిత్యుడు**

106. వేంగీ చాళుక్యుల కాలంలో 'సగం తెలుగు' 'సగం సంస్కృత భాషలో వేసిన శాసనం ఏది?

జ: **అహదనకర శాసనం.**

SAKSHI